# చిన్నారిలోకం

## కోయిల పాట

—శ్రీ మద్దులూరి రామకృష్ణ

"బ్రాహ్మలూ, బూరలూ, బుడగలూ అన్నీ చెల్లికి తెచ్చి యిచ్చారే జాన్సు - మరి నాకేవే అమ్మా ?"

"రేపు తిరణాలకువెళ్లి బిస్కట్లు, చాక్లెట్లు, తిమ్మిరిబిళ్ళలు, పూలు, కొండపల్లి బొమ్మలు ఇంకా అన్నీ కొనుక్కుందాంగా."

"మరే, నాకు బుర్రిపిట్ట కొని పెట్టుతావుటే అమ్మా ?"

"సరే, అట్లాగే! కంచంలో అన్నం చల్లారిపోతుంది. దుమ్మ పడుతుంది. తొర తొరగా తినమ్మా జానకీ !"

"ఒక పిట్టకథ చెప్పుతూంటే ఊఁ కొట్టుతూ దబ్బున అన్నం తింటా" అంది జానకి.

"మన దేశానికి ఉత్తరాన ఎత్తయిన మంచు కొండ లున్నాయి. ఆ పెద్ద కొండల్లో కాశ్మీరుదేశంవుంది ఆదేశాన్ని పాలించే రాజుగారిమేడ ఎంచక్కగా ఉంటుందను కున్నావు! ఎటు చూచినా పూలతోటలే. ఆపూల తోటల్లో రంగు రంగుల గులాబీలు - చామంతులు, మందార పూలు మరెన్నో రకరకాల పూలు చూడ ముచ్చటగా ఉంటయ్ ద్రాక్షపండ్లు గుత్తులు గుత్తులుగా తీగెలనుండి వ్రేలాడుతుంటే ఆ దారినే పోయే వాళ్ళకు నోరు ఊరుతుంది ఆతోటలో ఎంతసడచినా అంతు చిక్కదు ఆతోటల అందం చూడాలనిందే కాని ఎవరూ మాటల్లో చెప్పలేరు "

"పిట్టకథ చెప్పుమంటే రాజుకథ చెప్పుతావేమే అమ్మా."

"పిట్టకథే చెప్పుతున్నా - విను తొందరపడకు "

"ఆ పచ్చని తోటలనడుమ ఒకఅంద మైనమేడఉంది. ఆ సొంపైన మేడ లోనే, ఆ దేశపురాజు హాయిగా ఉంటాడు. ఆమేడ గోడమీద మన ప్రతిబింబాలు చూడచ్చు ఆమేడను ఎంతో చక్కగా పాలరాతితోనే కట్టాడు. రాజుగారి దర్బారు అంతా రత్నాలు, ముత్యాలతో పొదిగారు అదర్బారు ధగధగా మెరుస్తుంటే చూచేవాళ్ళకళ్ళు చెదిరిపోయేవి "

"ఆ రాజుగారు ఆ మేడ విడిచి ఎప్పుడన్నా ఆ తోటలోకి షికారు వెళ్ళేవాడేనా, అమ్మా !"

"ఊహుఁ - ఆయన ఎప్పుడూ ఆ మేడలోనే వుండేవాడు. ఒక్కసారి అయినా షరదాకు ఆ తోటలోకి షికారుకు వెళ్లడు. ఆ మేడలోనే పూలకుండల్లో రకరకాల పూల మొక్కలు పెట్టుకొని అనిచూచే ఆనందించేవాడు. ఇక ఆతోట అందం ఎట్లా వుండేదో ?"

"పోయి చూడాల్సిందే జానకి - మీ నాన్నను అడుగు - ఈ దేవపి సెలవులకు మనలను తీసికొనివెళ్ళి ఆ సుందర కాశ్మీరును చూపిస్తారేమో మని ?"

"ఆ అందమైన తోటల నడుమ చక్కని సరస్సులు. ఆ సరస్సుల లోనికి నీళ్ళు. ఆ మంచు కొండలు కరిగి ఎప్పుడూ చిన్న ఏరులుగా పారుతూనే ఉంటాయి ఆ సరస్సులు నిండితే ఆ కమ్మనినీరు పిల్లకాలువలగా దిగువకు జరజరా పరుగెత్తుతూ ఉంటవి ఆ సరస్సులలో ఒక సరస్సు బలే బాగుంటుంది ఆ సరస్సునిండా ఎర్ర తామరలు కెంపులు లాగా మిల మిలా మెరుస్తూంటవి ఆ ఎర్రతామర నడుమ తెల్లని హంసలు వయ్యారంగా ఈదుతూండేవి.

"ఆ ఎర్రతామరల సరస్సు ఒడ్డున ఒక ఎత్తయిన పచ్చని చెట్టుఉంది ఆ చెట్టు కొమ్మల్లో ఒక చిన్నారి గూడు, ఆగూడులో ఒక నల్లనికోయల ఉంది. ఆ కోయల కుహు ఁ కుహు ఁ, కో ఓ, కో ఓ అని తియ్యగా పాడుతుండేది. ఆ పాట విని ఆతోటలోని పక్షులు మారు పాడేవి.

"అమ్మా ! మన రాంగోపాల్ అన్నయ్యగారింట్లో బుల్లిమైనా పిట్టను చూచావా ? అది బలే పాటలు పాడుతుందికదూ ?" "దాని కథే చెప్పుతున్నా విను.

"గలగల పారే ఆ పిల్లకాలువలలో చేపలు పట్టేందుకు జాలరులు వలలతో వచ్చేవారు. అంతలో ఆ నల్లని కోయిల కుహుఁ, కుహుఁ, కో ఓ, కో ఓ అని కమ్మగా పాట అందు కొనేది ఆ జాలరులు చేపలు పట్టడం మానేసి ఆ ఎర్రతామరల సరస్సు ఒడ్డున చతికిలబడి ఆ తియ్యని పాట కోసం చెవికోసుకొనేవారు.

"దూరదేశాలనుండి ఆ సుందర కాశ్మీర్ అందాన్ని చూడడానికి జనం ఏడాది పొడుగునా వస్తూనే ఉండే వారు. ఆసాగరైన దేశం చూడవచ్చిన యాత్రికులు లోకంలోకల్లా అందమైన సులాబి పూలతోటలు, ఆ సొంపైన పాలరాతి మేడ, కన్నుల పండుగగా ఉండే ఆ ఎర్రతామర సరస్సుచూచి చాలు ఆనందించేవారు.

"ఆ ఎర్రతామరల సరస్సు ఒడ్డున నిలుచొని ఆ కోయిలపాట వినకుండా ఏ పాటపాడితే పోడంటే వమ్మజాన్కీ !"

"అమ్మా, ఆ కాశ్మీరు కోయిలలు మన కోయిలకంటె అంత కమ్మగా ఎట్లా పాడుతుంటవే?"

"ఆ కోయిలలు ఆ లేత చిగురుళ్ళు తిని, ఆ తియ్యని ఏటి నీరు త్రాగి మత్తెక్కి అంతకమ్మగా పాడుతవమ్మ జానకీ. సంగీతంనేర్చుకొని నీవుకూడా హాయిగా పాడితే నీ పాట కోయిల పాటలాగా ఉందని అంటారమ్మా

"ఆ కోయిలపాట విన్న వారు మళ్ళీమళ్ళీ ఊళ్ళకు తిరిగి వెళ్ళినా ఆ కాశ్మీరు కోయిల పాట వారిచెవులలో మారు మ్రోగుతూనే ఉంటుందట

ఆ కోయిలపాటతో ఉప్పొంగి కవులు పాటలల్రాసి పాడుతూ ఉంటారు.

"అమ్మ నువ్వు వెళ్లవా కాశ్మీరు?"

"చిన్నప్పుడు మా నాన్నగారు నన్ను తీసుకొనివెళ్ళారు. ఆ చూచిన జ్ఞాపకంకొద్దీ చెప్పుతున్నాను."

"అమ్మా అయితే మనం ఒకసారి కాశ్మీరు చూచిరావలసిందే. ఇక కథ చెప్పు "

"ఆ కోయిల పాటతో ఒళ్ళు పులకరించి ఎన్నో పాటలు కవులు వ్రాశారు. ఎందరో పుస్తకాలు కూర్చారు. అందులో ఒక మంచి పుస్తకం ఓనాడు ఆ రాజుగారి చేతిలోకి వచ్చింది.

"ఆఁ ఇదేమికోయిలపాట. అదేమి కోయిల! జాతోటలోనేఉందా ? ఎర్రతామరల సరస్సు ఒడ్డున నిలుచుంటే ఆ తియ్యని పాటవినవచ్చా ! అబ్బా - నాకింతవరకూ ఆసంగతి తెలియకపోతే" అని ఆ కోయిలనుగూర్చి సంబరాలుపడుతూ అటూ ఇటూ చూచాడు.

"మన ఎర్రతామరల సరస్సుఒడ్డున ఒక కోయిల ఉందట. అదెంతో హాయిగా పాటపాడుతుందట దానిని మించి పాడేపిట్ట లోకంలోలేదట ఆ కవులంతా ఢంకామీద దెబ్బకొట్టి చెప్పుతున్నారు నిజమేనా-ఇంతవరకు నాకు, ఆ సంగతి చెప్పలేదేం" అని మంత్రిని రాజు అడిగాడు.

"ఆ సంగతి నే నెప్పుడూ వినలేదు రాజా !"

"ఆ కోయిల పాటవిని ఇవాళ నిద్రపోవాలి. దానిని పొద్దుకూటి లోగా నా వద్దకు తీసికొని రావాలి సుమా ?"

"ఆ కోయిల ఏచెట్టుమీద ఉందో, ఏమో, అది మనకు అంత తేలికగా చిక్కుతుందా రాజా !"

"పో, పోయిఎట్లాగైనా ఆ కోయిలను తీసికొని నా ముందుకురా - అందాకా కనబడవద్దు."

మంత్రిగారికి ఏమీ పాలుపోలేదు అటూ, ఇటూ ఆ రాజుగారి మేడ చుట్టూ తిరిగారు. కొలువులో ఉన్న వారిని పేరుపేరున పిలిచి ఆ కోయిల సంగతి అడిగారు మంత్రిగారు.

"ఊహుఁ మాకేమీ తెలియదని" అంతా తలలు ఊపారు అందరినీ అడిగిఅడిగి మంత్రిగారు విసిగి పోయారు. వారు ఎంతో దిగులు పడ్డారు.

"ఆ కోయిల సంగతి అందరినీ అడగడం ఓచిన్ని దాసీపిల్ల వింది. 'ఓసామీ! నేను ఆకోయిలనుచూచా- అదే...మరే '

"'దబ్బునచెప్పు! నీవు ఏమిఅడిగినా ఇస్తాం కావాలంటే ఒకసంచిబంగారు కానులిస్తాం' అన్నారు మంత్రిగారు

"'సరే, నా వెంటరండి చూపిస్తా ఆ కోయిలను' అంది ఆ చిన్నపిల్ల

"ఆ అమ్మాయి దారి చూపిస్తూ ముందు నడుస్తూంది మంత్రిగారు ఆ పిల్లవెనుక సంతోషంతో వెళ్ళు తున్నారు ఆ మంత్రిగారి వెంట ఒకి వందమంది రాజుగారి మనుషులు తోటలోని ఎర్రతామరల సరస్సు వద్దకు నడుస్తున్నారు.

"అంతమందీ ఆ కోయిలను పట్టుకొని రావటానికేనా" అంది జానకి.

"ఆ కోయిలను నేను ముందు చూచానంటే నేను ముందు చూచానని కప్పాలు కొట్టాలని వాళ్ళంతా వెళ్ళారమ్మా జానకీ.

"చిన్ని చిన్ని అంగలు వేస్తూ ఆ అమ్మాయి ఎర్రతామరల సరస్సు ఒడ్డుకు వచ్చి ఆగింది.

'అదిగదుగో - అదే - ఆ చెట్టు మీదఉంది ఆ కోయిల' అంది ఆ పిల్ల

'ఓ అందాలకోయిలమ్మ! రా, అమ్మా, రా, మాతో, మా రాజుగారి కొలువుకు-నీ పాట, మాట వినాలని మా రాజుగారు మురిసిపోతున్నారు. నీ శాళ్ళకు బంగారు గజ్జలు కట్టుతాం. ముత్యాలదండ మెళ్ళో వేస్తాం! పెద్ద బంగారు పంజరం ఒకటి నీకు చేయిస్తాం. నీకు కావలసిన కమ్మని తిండి పెట్టుతాం. రా అమ్మ, రా. వచ్చి కమ్మగా పాడి మా రాజుగారిని జోకొట్టు, ఓ కోయిలమ్మ' అని మంత్రిగారు ఆ కోయిలకు బ్రతిమిలాడాడు.

'ఈ సొంపైన పచ్చనితోట, నా చిన్నారి గూడు, నీలి ఆకాశం, ఆ ఎత్తైన కొండలు, ఈ ఎర్రతామరల సరస్సు వదలి ఎక్కడికీరాను ఇంత కమ్మగా ఎక్కడా పాడలేను. కావాలంటే మీ రాజుగారిని ఇక్కడికేవచ్చి ఈ ఎర్రతామరల సరస్సుఒడ్డున పచ్చి గడ్డి పరుపుమీద మెత్తగా కూర్చుని హాయిగా నా తియ్యనిపాట వింటూ ఉండమనండి. కావలిస్తే ఇక్కడే ఒక మేడ కట్టించుకోమనండి' అంది ఆ కోయిల.

'ఆహాఁ అట్లాకాదు - మా రాజుగారి కోరికకు ఎదురు చెప్పడానికి ఎవరికీ దమ్ములేవు నీవు రాకపోతే పరేశాగాని - మా దుంప తెగుతుంది - మా మీద దయవుంచి రా అమ్మ ఓ కోయిలమ్మా' అన్నారు

"మంత్రి మాటలువిని జాలికలిగింది ఆ కోయిలమ్మకు. 'సరే - అట్లాగే వస్తా కాని నేనుఎప్పుడూ అక్కడుండను. నా యిష్టమున్నంతసేపు ఉంటా. ఈ చెట్టు నన్ను కన్నతల్లి లాగా కాపాడుతూంది. ఈ సరస్సు నా దప్పికి తీరుస్తుంది' అంటూ ఆ కోయిల రాజుగారి కొలువుకు బయలు దేరింది ఆ కోయిల కిటికీలో వచ్చి వాలింది. తియ్యగా పాడింది అంతా ఒళ్ళుమరచి చెవులు నిక్కబొడుచుకొని ఆ కోయిలపాట విన్నారు

'ఓకోయిలా ! నీకేమి కావుకి కావాలి ? అడుగు ఇస్తాం' అన్నారు రాజుగారు

'నాకేమీ అక్కరలేదు. మీరు నా పాట విని ఆనందంతో ఉప్పొంగి పోయారు. అదే నాకు పదివేలు. నా చిన్నారిగూటికి వెళ్ళుకా సెలవు' అంది ఆ కోయిల

'ఉహుఁ, నీ కోసం పెద్దబంగారు పంజరం చేయిస్తాం. ఆ పంజరానికి రత్నాలు, వజ్రాలు పొదిగిస్తాం నీ మనసు అయినట్లు ఆడుతూ, కులాసాగా ఇక్కడే ఉండిపో కోకిలమ్మా' అన్నాడు మంత్రిగారు

"ఆ కోయిల తియ్యనిపాట విన్న వారు అంతా దాని గొప్పతనం చెప్పుకొని మురిసిపోతున్నారు ఆనందంతో ఆ కోకిలమ్మ కమ్మనిపాట మళ్ళీ మళ్ళీ వినాలని ఒనం ఎగబడుతున్నారు కొంతసేపు పాడిపాడి ఆ కోకిలమ్మ ఎగిరిపోయింది.

"ఓనాడు కాశ్మీరు రాజుగారికి జపానురాజు ఒకవింత కానుకను ఒక పెద్ద బంగీలో పంపాడు

"బంగీ అంటే ఏమిటే అమ్మా ?"

"బంగీ అంటే తెలియదమ్మా జానకీ, మొన్న మీనాన్నగారు ఆ కోయిలమ్మకు. 'సరే - అట్లాగే వస్తా కాని నేనుఎప్పుడూ అక్కడుండను. నా యిష్టమున్నంతసేపు ఉంటా. ఈ చెట్టు నన్ను కన్నతల్లి లాగా కాపాడుతూంది. ఈ సరస్సు నా దప్పికి తీరుస్తుంది' అంటూ ఆ కోయిల రాజుగారి కొలువుకు బయలు దేరింది ఆ కోయిల కిటికీలో వచ్చి వాలింది. తియ్యగా పాడింది అంతా ఒళ్ళుమరచి చెవులు నిక్కబొడుచుకొని ఆ కోయిలపాట విన్నారు

'ఓకోయిలా ! నీకేమి కావుకి కావాలి ? అడుగు ఇస్తాం' అన్నారు రాజుగారు

'నాకేమీ అక్కరలేదు. మీరు నా పాట విని ఆనందంతో ఉప్పొంగి పోయారు. అదే నాకు పదివేలు. నా చిన్నారిగూటికి వెళ్ళుకా సెలవు' అంది ఆ కోయిల

'ఉహుఁ, నీ కోసం పెద్దబంగారు పంజరం చేయిస్తాం. ఆ పంజరానికి రత్నాలు, వజ్రాలు పొదిగిస్తాం నీ మనసు అయినట్లు ఆడుతూ, కులాసాగా ఇక్కడే ఉండిపో కోకిలమ్మా' అన్నాడు మంత్రిగారు

"ఆ కోయిల తియ్యనిపాట విన్న వారు అంతా దాని గొప్పతనం చెప్పుకొని మురిసిపోతున్నారు ఆనందంతో ఆ కోకిలమ్మ కమ్మనిపాట మళ్ళీ మళ్ళీ వినాలని ఒనం ఎగబడుతున్నారు కొంతసేపు పాడిపాడి ఆ కోకిలమ్మ ఎగిరిపోయింది.

"ఓనాడు కాశ్మీరు రాజుగారికి జపాను రాజు ఒకవింత కానుకను ఒక పెద్ద బంగీలో పంపాడు

"బంగీ అంటే ఏమిటే అమ్మా ?"

"బంగీ అంటే తెలియదమ్మా జానకీ, మొన్న మీనాన్నగారు బాదకు బొంబాయినుండి గడియారం కోసం రాస్తే వచ్చిందే అది "

"ఆఁ ఆఁ తపాలా జమాను తెచ్చి ఇచ్చిన ఆ చిన్న పెట్టేనా ?"

"ఆఁ అదే బంగీ" అంది జానకి అమ్మ

"ఆ బంగీలో ఒక టిక్ టిక్ మనే చేతిగడియారం ఉందికదూ అమ్మా - దానికి ఒకసారి 'కీ' ఇస్తే మళ్ళీ వారం రోజులదాకా 'కీ' యివ్వనక్కర లేదట. బలే కమ్మత్తుగాఉందే ఆ గడియారం. మరి ఆ రాజుగారి బంగీలో ఏమున్నదే ?"

"అదే చెప్పుతున్నా - ఊకొట్టు - ఊరకనే అడ్డుప్రశ్నలువేస్తే కథ ఆపేస్తా, నాకూ ఆకలి అవుతూంది. ఇంకా బోలెడు పనిఉంది !"

"అమ్మా, అమ్మా - ఇంకే మీ అడుగను ఊఁకొట్టుతా - ఆ కథ బంగారంకానూ ?"

"ఆ బంగీలో కోకో అని వాగే ఒక పిట్టఉంది ఆ పిట్ట పొట్టలో ఒక మరఉంది. 'కీ' ఇస్తే ఆ మర గిరగిరా తిరుగుతుంది. చరచరా ఆ పిట్ట కిలకిలా పాడుతుంది. ఆ పిట్ట వొళ్ళంతా బంగారం. ఆ బంగారంమీద చక్రాలు, రత్నాలు ధగధగా మెరుస్తున్నయి దూరంగాచూస్తే అది ఒక బంగారు పిట్ట అనే అనుకుంటారు

"ఈ కొత్త బంగారు పిట్టను జనం వేలంవెర్రిగా గుంపుగుంపులుగావచ్చి చూస్తున్నారు. 'కీ' ఇస్తేసరి ఎంత సేపయినా విసుగులేకుండా పాడేది

"ఈ కొత్త బంగారు పిట్టమీద రాజుగారికీ మోజు జాస్తయింది గదిలో రాజుగారిప్రక్క దాపున ఒక మెత్తటి మెఖమల్ సిల్కు దిండుమీద దానిని పెట్టారు రాజుగారు ఎప్పుడూ ఆ పిట్టను విడిచి ఉండేవారు కాదు ఎక్కడికి వెళ్ళినా దానిని వెంటతీసుకు వెళ్ళేవారు, 'కీ' ఇస్తూంటే సరి ఎప్పుడూ ఎంతసేపు పాడమన్నా ఆ పిట్ట పాడుతూనే ఉండేది

"ఆబంగారు పిట్టపాట వినగావినగా కొంత కాలానికి రాజుగారికి విసుగు పుట్టింది. కాసేపు వింటే అలసట వచ్చేది. ఇంకా వింటే తలనొప్పి కూడా వచ్చేది.

"అప్పుడప్పుడు ఆ కోయిల తియ్యని పాట ఆ రాజు చెవులలో గింగుర్లు మనేది. 'అయితే ఆకోయిల ఎక్కడ ఉంది ?'

"ఆ ఎర్రతామరల సరస్సు ఒడ్డున ఉన్న ఆ చెట్టుమీద తప్ప మరెక్కడ ఉంటుంది ఆ కోయిల! కుహుఁ కుహుఁ కోఓ, కోఓ అని అది పాటలు పాడుతూ హాయిగా ఉంది.

"అయిదేండ్లు గిర్రు గిర్రున తిరిగినయి. ఆ పిట్ట పొట్టలోని మరలు 'కీ' ఇచ్చినప్పుడల్లా తిరిగితిరిగి అరిగి పోయినయి. ఆ పిట్టపాటలు వినివిని ఆరాజుగారి తలనొప్పి జాస్తిఅయింది.

"'ఛా, ఆపాడు పిట్టను తీసి తుంగలో తొక్కండి' అని రాజుగారు చీదరించు కున్నారు

"రాజుగారి తలనొప్పి ఎన్నాళ్లకూ తగ్గితే ఒట్టు. తలనొప్పి పెద్దరోగంగా మారింది. రోగం బాగా ముదిరింది

"నిల్కు పరుపుమీద పడుకున్న ఆ రాజుగారికి అటూ ఇటూ మెత్తగా దిండ్లు పెట్టారు. గాలి చల్లగా వీస్తున్నది ఏమిటేపనా రాజుగారికి ప్రక్కకు తిరగలేకగా! ఆ యాసం యెక్కువైంది. ఎన్ని మందులు ఇచ్చినా తగ్గలేదు తెల్లవారితే మళ్ళీ రాజుగారిని చూడగలమన్న ఆశ ఎవరికీ లేకపోయింది

"'ఆ కోయిలవచ్చి పాట పాడితే బాగుండు' అని రాజుగారు ఎంతో కష్టంతో అన్నారు

"ఏ చిత్రమో ఏమో కుహుఁ కుహుఁ కోఓ, కోఓ అని కమ్మని పాటతో ఆ రాజుగారి గది అంతా నిండిపోయింది

"'అమ్మయ్యా' అని రాజుగారు అటునుండి ఇటు పొర్లాడు.

"'తల్లీ, కోకిలమ్మా! వచ్చావా, వచ్చి నన్ను బ్రతికించావమ్మా' అని ఆనందంతో మెల్లగా అన్నారు రాజుగారు

"'ఓకోకిలమ్మా, నీకేమికావాలన్నా ఇచ్చేస్తాం, అడుగుఅమ్మా, అడుగు' అని మళ్ళీ అన్నారు రాజుగారు.

"'నాకేమీ కావాలి! మీరు హాయిగాఉంటే అదేచాలు. అంత కన్నా కావలసిందేముంది. మీరు సుఖంగా పడుకోండి. నేను కమ్మగా పాడుతా. మీ జబ్బు త్వరగా నయమవుతుంది ' అంది ఆ కోయిల.

"ఒకవారం గిరగిరాతిరిగి వచ్చింది. రాజుగారుమామూలుమనిషిఅయ్యారు.

"ఆ కోయిల తియ్యని పాటతో రాజుగారి జబ్బు నయమయిందని ఆ దేశంలోని వాళ్ళందరికీ తెలిసి చాలా ఆనందించారు

"'ఇక్కడే ఉండిపోవాతల్లీ,కోయిలమ్మా' అని రాజుగారు జాలిగా అడిగారు.

"'ఆహాహా! ఓ రాజా! మీకోసం రోజూ ఇక్కడకు వొస్తుకూకేళిక వస్తా. ఈ కిటికీకక్కమీదవాలి మీకు ఆనందంకలిగేటట్లు పాడుతూఉంటా అంతేకాని ఎప్పుడూ ఇక్కడ నేనుండనుబాబు !' అంది కోయిల.

"ఆ తర్వాత రాజు 'నీయిష్టం'అని అన్నాడు రాటికీ నేటికీ ఆ కోయిల పాట వినిపిస్తూనే ఉంటుంది. ఎర్ర తామరల సరస్సు వొడ్డున నించొని వినండి మీరున్నూ.

బుద్ధ

(కత్తిరింపులు) —వి. పి శర్మ

## వసపిట్ట

శ్రీ బి. వి నరసింహారావు

వసపిట్ట వంటారు
వట్టినే అందరూ
తేరికేదీ నాకు
తెగవాగడానికీ !
గిట్టకేమో, రాము
మొట్ట మొదటన్నాడు
పట్టుకొని ఆ మాట
పదిమంది అన్నారు.
మొన్న మా యింటి కొక
ముసలితా తొచ్చాడు
గడ్డ మొక గజ ముంది
చెడ్డచెముడూ వుంది.
వేణు, గోపీ, నేను
వెళ్ళాము సర్కసుకి
కోతి చేసిన పనులు
గొప్పగా వున్నాయి.
తోటలో సరదాగ
ఆటలాడుతు మొన్న
తిరపయ్య, కృష్ణుణ్ణి
తెగచావగొట్టాడు.
మాస్టర్లు నన్నొక్క
మాటైన అనరసలు
ఎందుకంటే నేను
ఏ అల్లరీ చేయను.
లెక్కల్లో, తెలుగులో
ఒక్కటేమిటి, నేను
అన్నిట్లో ఫస్టేను
ఆ మాట కొస్తేను.
అన్నట్టు ఆ మధ్య
అమరావతికి మేము
పిల్లలంతా యాత్ర
వెళ్ళి తిరిగొచ్చాము.
మాటల్లోపడి నేను
మరచిపోయానయ్యో
నాన్న పొదుముకి డబ్బు
నా కిచ్చి పంపారు.

## పిచ్చుక గూడు

డి. వి. బి. రామారావు

"అమ్మగారూ, అబ్బాయిగోరు పూరికే పిచ్చుగ్గూడు చూపెట్టి ఏడుస్తున్నారండి తీసిపెట్టకండి"

"ఏరా బాబూ ఏంకావాలి ?"

అంటూ అమ్మ సముదాయించబోయింది. ఆ కెంకేళ్ళ కుర్రాడు పిచ్చుగ్గూడు చూపెట్టి ఇల్లెగిరిపోయేలా రాగం తీస్తున్నాడు ఇంతలో బుంగమీసాల తండ్రి వచ్చి, "ఏరా గాడిదా, ఆ కుర్రాడు అలా ఏడుస్తూంటే పూరుకొన్నావే" అని గదమాయించాడు.

"అబ్బాయిగోరికి పిచ్చుగ్గూడు కావాలటండి."

"ఊఁ తీసివ్వకపోతే అలా నిలబడ్డావేం ?"

"అందులో ప్రొద్దుట్నే పిచ్చుక పిల్ల పెట్టిందండి."

"ఏడ్చింది. దానల్లాపడేసి ఆ పిచ్చుగ్గూడుతియ్యి." అదంతా అబ్బాయి మీద ప్రేమో, సహజ కర్కశత్వమో తెలీదు. అయ్యగారి మాటకు పాలేరు జవదాటలేదు అబ్బాయిగారు కోరిక నెరవేరినందులకు, సంబర పడ్డాడు కాబోలు. నోరు మూసుకొని పూరుకొన్నాడు పిచ్చుగ్గూడు చంకనెట్టుకొని అప్పుడే కళ్ళు తెరిసిన పిచ్చుక పిల్ల, మానవుల దాక్షిణ్య మెఱుగని పసికూన, తల్లికోసము గగ్గోలు పడింది నోరులేని ఆ పసికూన నోట్లో దుఃఖించింది ఆయాసపడి, అలసి, సొలసి తూలిపోయింది.

♦ ♦ ♦

కాలుగ్గింజలు నోట కరుచుకొని, ఆ తల్లి తన గూడుకు చేరుకొంది. కాని అక్కడ గూడు లేదు. దూలంమీద కన్నీటి కాలవలో తూలిపోయిన పసి బిడ్డ కనబడింది కన్నకడుపు తరుక్కుపోయింది "అయ్యో నాచిట్టి తండ్రీ ఇలాపడిపోయావే నమ్మా" అంటూ గట్టిగా కాగలించుకొని దుఃఖించింది. నోరులేని పసిపాప ఏమని చెప్పగలదు. అప్పుడే యజమానిగారి ముద్దుల బిడ్డడు పిచ్చుగ్గూడు కతవిధాల భిన్నం చెయ్యడంలో కృతకృతపడుతున్నాడు. ఆ పిచ్చుక సంగతి గ్రహించింది తమ బిడ్డకోసము, తనబిడ్డను గూడు నుండి వేరుచేశారు సంవత్సరాన్లు కష్టపడి కట్టుకొన్న గూడును కడ్డి పరకతో పోల్చారు. పాపం, ఆఅల్ప జీవి మానవుల్లేఎలా ఎదిరించగలదు దానికి న్యాయంచెప్పే దిక్కెది కన్నీరుకార్చి తనబిడ్డను ఓదార్చింది తెచ్చిన గింజలు నోటిలోపెట్టింది తల్లి హృదయంలో నిశ్చింతగా పరుక్కొంది ఆ పసిపాప

♦ ♦ ♦

"కడప ఎదురునుండి చూచుమాలకు స్థానం మార్చింది పిచ్చుక. పిచ్చుక పిల్ల చక్కగా పెరిగింది. తల్లిప్రేమతో హృదయానందము పొందింది, తానూ ఎగురుతోంది. చక్కని తోటలు, పొలాలు చూస్తోంది ఆనాడు ఆలస్యంగా చేరుకొంది తల్లిపిచ్చుక.

"ఏం చిట్టితండ్రీ ఇంతఆలస్యము చేశావు ? పేస్తాలతో వరిపొలము పోయావా ? " అని అడిగింది.

"లేదమ్మా, మన యజమానిగారబ్బాయితో ఆడుకొన్నాను."

"ఎవరితో! ఆ తుంటరి కుర్రాడితోనా ? వద్దమ్మా వాళ్ళకు మనలాంటి అల్పజీవులందరికీ కే, పువ్వునువల్చినట్లు నల్పేస్తాడు మనదికూడా జీవమేనేది వారికి తెలియదు".

"లేదమ్మా ఆ అబ్బాయి తిరుకుతో పిచ్చుగ్గూడు కట్టుతుంటే నేనక్కడకు వెళ్లాను. దా దా పిచ్చుకా ఇందులో కూర్చో ఇట్లు తెస్తానన్నాడు తెచ్చి పోసాడుకూడాఅమ్మా".

"అయినా జాగ్రత్తమ్మా, నిప్పుతో చెలగాటము, ఆ అబ్బాయి చేతికి చిక్కకు"

"ఎగిరి ఎగిరి గంతులేస్తే, మన్ను పట్టుకోబోయాడు. నేను అందలేదు. ఏడ్చిపోయాడమ్మా అంత సహనము లేకపోతే ఎలాగమ్మా "

"పిచ్చికూడాన్నా, మానవులంతా అంతే చేతకాకపోతే ఏడుస్తారు చిన్న పనిజరుగుతే ప్రపంచము జయించినట్లు సంతోషిస్తారు. బాల్యకాల నియమం లేదు" హాయిగా తల్లిప్రక్క ఆ రాత్రి నిద్రపోయింది పిచ్చుక్కూన.

♦ ♦ ♦

"అమ్మా, చూడవే . ఆ పిచ్చుక నాకు చిక్కకుండా పారిపోయింది. దాన్ని పట్టుకొని నా కిప్పించవూ"

"అలాగే నాయనా, వైశాఖోచ్చాక ఆ గూడులోంచి తీయిస్తా "

"అమ్మా, అదే మనవడ్డన్నీ తినేసి, ఎగిరిపోయింది. నాకు దొరకలేదు. మరే కెంకడు పట్టుకొచ్చాక గాదిలో పడేస్తా" అంటూ రాగము మొదలు పెట్టాడు ఆ ముద్దులబిడ్డడు.

"అలాగే నాయనా. ఏడ్వకు " తల్లి సముదాయించింది.

"ఒరేయ్ కెంకా ఆ గూట్లోంచి పిచ్చుకొచ్చాక తెచ్చి ఆ అబ్బాయికివ్వరా" అంటూ యజమానురాలు ఆజ్ఞాపించింది. "అదేమిటమ్మాపాపం. ఆ తల్లిపిచ్చుక ఏడ్వదండీ", "ఏడ్చింది. అబ్బాయి ఏడుస్తుంటే తీసివ్వర. తియ్యి". గూడంతా కాలికి, చక్కడి కక్కడ పాడుచేసి, "లేదమ్మగారూ. పిచ్చుకలు రెండూ ఎక్కడికో పోయి వుంటాయి. రాగానే తీస్తాను" అంటూ చూపుదిగి దుమ్ము దులుపుకొన్నాడు.

♦ ♦ ♦

"అమ్మా చూడమ్మా గూడంతా ఎలా పాడుచేశాడో" అంటూ పిచ్చుక పిల్ల తల్లికి చూపింది. "అబ్బాయి అటు పోకు, మనం ఇంకోచోటికి పోదాం. ఇక్కడ వస్తువుల్ని బ్రతకనిచ్చేలాలేదు. మళ్ళీ అబ్బాయి ఏడ్చాడనుకోబోతే నిన్ను పట్టుకు పోవడానికి ఈ గూడంతా ప్రయత్నం చేసి వుంటారు" అంటూ తల్లి కళ్ళకు పెట్టుకొంది "నేనెంతకోమిటిచిట్టి మన ప్రాణాలతో మనకాళ్ళకు చెలగాటము మనవెనా గాలిబొమ్మలా పుట్టాము కాని, మనకు జీవమన్ను ప్రాణబలము కాదు వాళ్ళదృష్టిలో" ఆ పిచ్చుకలు రెండూ ఎక్కడికో ఎగిరి పోయాయి. కాలకట్టు కొబ్బరిచెట్టుమీద గూడు కట్టుకొన్నాయి.

♦ ♦ ♦

పొలానికి, కాలకట్టు మీదుగా పోతున్నాడు యజమాని పక్కచేళ్ళ దూడపడి మేస్తోంది ఒర్లుచుండ్రి చేతికర్ర గిరాటు వేశాడు అది దారి తప్పి, కొబ్బరిచెట్టుగూడుకు తగిలింది. పిచ్చుక్కూనకు పెట్టున తగిలింది. గీచుమంటూ క్రిందపడి పోయింది కర్రతీసుకొంటూ చచ్చిన పిచ్చుకను చూసి, "ఒరేయ్ వెంకా. ఇదిగో మన అబ్బాయికు కావలసిన "పిచ్చుకపిల్ల" అంటూ కేకవేశాడు రవ్వుమంటూ వచ్చింది ఎక్కడినుంచో తల్లి పిచ్చుక. పిల్లను నోటకరచుకొని పోయింది

"దుర్మార్గులు. ఏ పాపమెరుగని నాపసికూనను పొట్టనుబెట్టుకొన్నారు; చచ్చినా జాలిమాలని గుండెలు."

వేడి చక్కలు రెండు నేలకు కార్చింది తల్లి పిచ్చుక

## చెలికాడు

శ్రీ కవిరావు

కుంభవృష్టిగ వర్షంబు కురిసి కురిసి
వెలిసి నంతనె అక్కతో కలిసి నేను
బయలు దేరితి చల్లగా బడికి బోవ
బాటలో పిల్ల కాల్వల దాటుకొనుచు.

తడిసి వానకు ముద్దయై నడువలేక
నడువలే కాకలిని తూలి పడుచునున్న
కుక్క పిల్లనుగని రొట్టె ముక్కవేయ
సాను భూతిగ నన్నది సాగనంపె.

చక్కగా నేను బడికేగు సమయమందు
దారికాచియు పరుగున జేరవచ్చు
దినదినమ్ములు నాతోడ దిరుగు చుండ
ఇద్దరికి మధ్యస్నేహంబు వృద్ధియయ్యె.

రొట్టె ముక్కలు అన్నమ్ము పెట్టుచుంటి
అమ్మనాటుగ గొని తెచ్చి అప్పుడపుడు,
ఎట్లుతీర్చెద ఋణమని నట్లుచూచి
తోక నాడించి యెదియొ నాతో వచించు.

తీరనొక నాడు ప్రత్యూప కారమింక
చేయుదలపెట్టె కాబోలు స్నేహితునకు
ఈడ్చుకొని తెచ్చిపెట్టె మా యింటిముందు
కంపుగొట్టెడు ఒకయెద్దు కాలిబొమికె.

అమ్మగని దాని చేష్టల కాగ్రహించి
కట్టెతో కాలు విరుగగ గొట్టె నపుడు
ఏడ్చుచును మేగ తన తొంటి నీడ్చుకొనుచు
తిరిగి చూచుచు నెచ్చెలి పరుగు తీసె.

కొంచెమేనియు ఓర్పు వహించలేక
చిట్టి చెలికాని నమ్మపోగొట్టెగాని
అతని విశ్వాస మింతయంతనగ వశమె
అట్టి చెలికాడు మరల నా కెట్టులబ్బు ?